
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం


శనివారం 22.02.2025

## విలేఖరులు కావలెను



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# 12 ఏళ్ల మోదీ పాలన 12 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?

## సీఎం రేవంత్‌రెడ్డి

- ఇందిరమ్మ ఇండ్లులేని గ్రామాల్లో ఓట్లడగం
- డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లోనే బీఆర్ఎస్ పోటీ చేయాలి
- బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం
- 'ప్రజా పాలన- ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** రాష్ట్రంలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇందిరమ్మ ఇండ్లులేని గ్రామాల్లో ఓట్లు అడగబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూం లు మంజూరు చేసిన గ్రామాల్లోనే ఆ పార్టీ నేతలు పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఏడాదికి ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో అర్హులందరికీ ఇండ్లు పంపిణీ చేస్తామన్నారు. శుక్రవారం నారాయణపేటలో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి బాట' బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. గత పదేళ్ల కేసీఆర్

మిగతా 2లో





# కూతురు పెళ్లిలో తండ్రికి గుండెపోటు

- కామారెడ్డిలో విషాదం
- కూతురు పెళ్లిలో కుప్పకూలిన తండ్రి
- ఆస్పత్రికి తరలించే లోపు మృతి



కలంజ్యోతి, కామారెడ్డి : కాళ్లు కడిగి బిడ్డ కన్యాదానం చేయాల్సిన తండ్రి..అప్పటివరకు హుషారుగా బిడ్డ పెండ్లి పనుల్లో మునిగి తేలాడు..బంధువులను ఆహ్వానించారు. కల్యాణ మండపమంతా కలియ తిరిగి పెళ్లి పనులు చూసుకున్నాడు. అయితే ఇంతలోనే మాయదారి గుండెపోటు..అప్పటివరకు హుషారుగా తిరిగిన వ్యక్తి కుప్పకూలాడు. కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం.. కన్న కూతురు పెండ్లి జరుగుతుండగా.. పెండ్లి మండపంలోనే గుండెపోటుతో కుప్పకూలిపోయాడు ఓతండ్రి. ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. దాంతో పెండ్లి ఇంట్లో విషాదం నెలకొంది. భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లికి చెందిన కుడిక్యాల బాలచంద్రం (54) గుండెపోటుతో మృతిచెందారు. జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న బాలచంద్రం..శుక్రవారం తన పెద్ద కూతురు మహాలక్ష్మి పెండ్లి స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.. కుటుంబ సభ్యులు, బంధువులు అందరూ పెండ్లి మండపం చేరుకున్నారు. పెళ్లితంతు మొదలైంది. తాళికట్టే కొద్ది సమయానికి ముందు బాలచంద్రం ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. చికిత్సకోసం బాలచంద్రాన్ని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు కుటుంబసభ్యులు. బాలచంద్రానికి సీపీఆర్ చేసి పరీక్షించారు డాక్టర్లు.. అప్పటికే గుండెపోటుతో మృతిచెందినట్లు నిర్ధారించారు.

# అట్టహాసంగా ఈ -బాహా సే ఇండియా



- బీవీఆర్ఐటీ వేదికగా పోటీలు
- 19 రాష్ట్రాలు.. 77 బృందాలు..
- ఆలోచింపజేస్తున్న ఎగ్జిబిట్స్
- ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులు

3లో






## బంగారు భవిష్యత్తు కోసం..
# గమ్యాన్ని ఏర్పరచుకోవాలి
### జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత

**కలంజ్యోతి, జగిత్యాల :** విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం ఒక గమ్యా న్ని ఏర్పరచుకొని దాన్ని కోసం ఎన్ని అడ్డంకులైనా ఎదురుకొని ముందుకు సాగా లని, తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ రాబోయే పరీక్షలకు సంసిద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసి న జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ జగి త్యాలతో చేపట్టిన 'నేను.. నా గమ్యం.. నా ప్రయాణం..' అనే ప్రేరణ కార్యక్ర మాని కి లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాబోయే పరీక్షలకి చెడు ఆలోచనలకు తావివ్వకుండా పరీక్షలను ఏ విధంగా ఎదుర్కోవాలి, ఒక గమ్యాన్ని ఏర్పర చుకొని చేదించి వారి ఉన్నత శిఖరాలను ఏ విధంగా అధిరోహించాలనే అం శాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజకుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, జిల్లా విద్యాధికారి రాములు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీలత, వక్తలు రాజేందర్ మరియు శృతి, డీసీపీయూ సిబ్బంది, కాలేజీ అధ్యాపకులు, విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలొంక రామన్న జాతర మహోత్సవానికి రూ.లక్ష విరాళం

**కలంజ్యోతి, వేములవాడ :** మహా శివరాత్రి పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామఇలవేల్పు, గ్రామాన్ని ఎల్లవేళ లా కాపాడే దైవం, స్వయంభువు వెలసిన శ్రీలొంక రామన్న స్వామి జాతరతో పాటు ఈ నెల 27న అన్నదానం కార్యక్రమనికి గ్రామానికి చెందిన గుగులోత్ రాంరెడ్డినాయక్ రానున్న 'లొంక రామన్నస్వామి' వారి జాతర మహోత్సవానికి రూ.లక్ష విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా శ్రీలొంక రామన్నస్వామి ఆలయకమిటీ సభ్యులు గుగులోత్ రాంరెడ్డి నాయక్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు రాం రెడ్డి కుటుంబంపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధర్మపురి జలంధర్ ,పులి హరిప్రసాద్ ,తోట్ల అంజయ్య, నరేందర్, సత్తయ్య మల్లేష్, మనోజ్, నడిపి మల్లయ్య శ్రీధర్, నరేష్, రవి, రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల మోదీ పాలన 12 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?

▸▸ మొదటిపేజీ తరువాయి

పాలన, 12 ఏళ్ల మోదీ పాలన, 12 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పడావుపెట్టి కేసీఆర్ పాలమూరు జిల్లాను ఎడారిగా మార్చారన్నారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టుకు అనుమతి తెస్తే తనపై కోపంతో దాన్ని పడావు పెట్టారన్నారు. పాలమూరు వలసలు ఆపేందుకు ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు నమేం ప్రయత్నిస్తుంటే.. మమ్మల్ని అడ్డుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు కొడంగల్ నియోజకవర్గ పరిధి లోని లగచర్లలో గొడవ పెట్టాలని చూశారన్న సీఎం కలెక్టర్‌ను చంపేందుకు కుట్రపన్నారన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో పరిశ్రమలు రావొద్దా? మా పిల్లలకు ఉద్యోగాలు రావొద్దా? అని నిలదీశారు. అభివృద్ధిలో వెనకబడిన పాలమూరులో పరిశ్రమల ఏర్పాటును ఎందుకు అడ్డుకుంటున్నారని సీఎం బీఆర్ఎస్, బీజేపీ నేతలను



ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పాలమూరుకు అన్యాయం జరిగిందని చెప్పారు. పదేళ్లు అధికారంలో అనుభవించిన బీఆర్ ఎస్ నేతలు పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్‌కు ఎంపీ పదవి పాలమూరు ప్రజల భిక్ష అన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ దోచుకున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం కాదనీ ముందుగా కేటీఆర్, హరీశ్ రావు, కవిత అవినీతి పై మాట్లాడాలని సీఎం రేవంత్ సూచించారు. కేటీఆర్ కార్ రేసులో అవినీతికి పాల్పడినప్పటికీ, హరీశ్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రజాధనం దోచుకున్నప్పటికీ, లిక్కర్ కుంభకోణంతో కవిత తెలంగాణ పరువును దిగజార్చినా, కేసీఆర్ మాత్రం వాటిపై స్పందించలేదని ఆరోపించారు. పాలమూరు ప్రజలకు కేసీఆర్ చేసిన పాపాలే శాపంగా మారాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలమూరు పేదరికాన్ని చూపించి మార్కెటింగ్ చేశారన్నారు. పేదవాడి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇండ్లు అని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండాలన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలేదని సీఎం విమర్శించారు. మహిళా సంఘాలు మరింత ఆర్థికంగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలని ఏడాదికి రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.





# సీఎంకి ఉద్యమకారుల వినతిపత్రం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు టఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం రాశారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, 250 గజాల ఇంటి స్థలం, నెలకి రూ.25వేల పెన్షన్ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ద్వారా పంపారు. కార్యక్రమంలో టఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌడగాని రాజీరు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు సింగారపు సునీల్, కుమార్ మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి, ఉపాధ్యక్షుడు ఊదుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి మేడిద లక్ష్మణ్, సహాయ కార్యదర్శి శీలం రాజు, నూకల ముత్తయ్య, పరకాల కొమురయ్య, బూర్గు సూరయ్య, కాటి రాంబాబు, పాలకుర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి 3
శనివారం 22.02.2025 Local News



## క్రేన్ ప్రమాదంలో వ్యక్తి మృతి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఈనెల 20వ తేదీన వ్యవసాయ బావిలో క్రేన్ కూలిన ఘటనలో మరో కూలీ తీవ్రంగా గాయపడిన వేల్పుల వెంకటయ్య (52) వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం మేరకు.. గట్లనర్సింగాపూర్ గ్రామంలోని ఏడు మేకల సంపత్ కు చెందిన వ్యవసాయ బావిలో పూడిక తీసేందుకు గండికోట ఎల్లయ్య యజమానితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. పనులు చేస్తున్నక్రమంలో క్రేన్ కూలి పడగా ఆయన మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన వెంకటయ్యను అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వల్లెపు వెంకటయ్య శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## లారీ డ్రైవర్‌కు జైలుశిక్ష


**కలంజ్యోతి, జగిత్యాల :** అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా లారీని నడిపి ఒకరి మరణానికి కారణమైన నిందితుడికి న్యాయమూర్తి జడ్జి శ్యామ్ ప్రసాద్ 18 నెలల జైలు శిక్ష, రూ.5500 జరిమాన విధించారు. వివరాల్లోకి వెళ్ళితే ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన గటికె కృష్ణమూర్తి అనే వ్యక్తి 2018 లో లారీ జగిరి మల్లేష్ డ్రైవర్ అతివేగంగా వచ్చి వెనుక నుండి కృష్ణమూర్తి ద్విచక్ర వాహనంను ఢీకొట్టగా కృష్ణమూర్తి అక్కడికక్కడే మృతచెందాడు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పీపీ రాజేష్,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, కోర్ట్ కానిస్టేబుల్ రామును ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## దొంగతనం కేసులో జైలుశిక్ష

**కలంజ్యోతి, జగిత్యాల :** దొంగతనం కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష రూ.200 లను మెట్పల్లి జడ్జి అరుణ్ కుమార్ ఈ కేసును విచారంచి తీర్పు వెల్లడించారు. అయితే జగిత్యాల జిల్లా మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ ఆలయంలో 2024 అక్టోబర్ 28న జరిగిన దొంగతనం కేసులో బొల్లవేని మహేష్, మెట్పల్లి కి చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా నిందితుడు సదరు దొంగతనాన్ని చేసినట్లు ఒప్పుకున్నాడు.

## ప్రైవేట్ ఆస్పత్రుల్లో తనిఖీ

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు తనిఖీలు చేశారు. ఆసుపత్రుల స్థాపన చట్టం 2010 ప్రకారం ఆస్పత్రి నిర్వహణ, సేవలు కనీస వసతుల, రక్షణ చర్యల గూర్చి తనిఖీలు నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులు వేచి ఉండే స్థలం, వివిధ సేవలు, రుసుముల వివరాలు పట్టికను, ఇన్ పేషెంట్, వారికి కల్పించే వసతులు, ఎన్ని పడకల అనుమతి పొందిన వివరాలు పోల్చి చూశారు. ఫైర్ ఆక్సిడెంట్ సందర్భంగా నివారణకు తీసుకోవాల్సిన రక్షణ చర్యలు పరిశీలించారు. ఆస్పత్రి నుంచి వచ్చే వ్యర్థమైన నీరును శుభ్రపరిచే ఎస్టీపీ దాని నిర్వహణ పరిశీలించారు. ఆస్పత్రిలోని జీవవైద్యాలను నిర్మూలించేందుకు బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ వివరాలు పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది అర్హత పత్రాలను పరిశీలించి, ఆస్పత్రిలోని ఔషధ దుకాణాలను, సిబ్బంది అర్హతలను ప్రత్యేక సేవలు పరిశీలించారు. ఆస్పత్రి అనుమతి పత్రాలు రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, రాష్ట్ర బృందంలోని, డీపీఎంఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ వెంకటరామిరెడ్డి, వీరి వెంట ఆరోగ్య విద్యా బోధకులు కటకం భూమేశ్వర్ సీనియర్ సహాయకులు కుతుబుద్దీన్ పాల్గొన్నారు.







# అట్టహాసంగా ఈ-బాహా సే ఇండియా

**కలంజ్యోతి, నర్సాపూర్ :** బీవీ రాజు ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) నర్సాపూర్ లో ఈ-బాహా కేటగిరీ కోసం ఎస్ఏఈ 'బాహా సే ఇండియా' 2025, పోటీలలో రెండో రోజు టెక్నికల్ విషయాలపై పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలలో 85 బృందాలు దరఖాస్తు చేసున్నారు. అందులో 77 విద్యార్థుల బృందాలు పాల్గొంటున్నాయి. ఆంధ్ర ప్రదేశ్2, మహారాష్ట్ర 23, తమిళనాడు17, తెలంగాణ2, కేరళ7, ఢిల్లీ1, ఒడిశా2, మధ్యప్రదేశ్ 5, ఉత్తరప్రదేశ్ 3, గుజరాత్ 4, కర్ణాటక4, ఉత్తరాఖండ్ 1, త్రిపుర1, కర్ణాటక4, ఛత్తీస్గఢ్ 1, చండీగఢ్ 1, జార్ఖండ్ 1, జమ్మూకశ్మీర్ 1 హరియాణా1 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారు. దేశంలోని 19 రాష్ట్రాల కు చెందిన ప్రతిష్టాత్మక మైన విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీ, పేరొందిన యూనివర్సిటీ నుండి 77



విద్యార్థుల చేత సొంతగా డిజైన్ చేసుకొని వచ్చి వారి బగ్గీలతో ఈ -బాహా సే ఈ ఇండియా 2025 లో పాల్గొటున్నారు. శుక్రవారం ఈ - బగ్గీలకు సాంకేతిక తనిఖీలు, బ్రేక్ టెస్ట్, వర్షపు తుఫాను పరీక్షలు, డిజైన్ ఫైనల్స్, ఆవిష్కరణలు, ధ్రువీకరణ, ద్రోణాచార్య త్వరణం, డైనమిక్ ఘటనలు నిర్వహించడం జరుగుతోందని ఆర్గనైజింగ్ కమిటీ ఈ- బాహా సే ఇండియా నిర్వహ కులు తెలిపారు.

**పోటీలు.. సృజనాత్మకతకు అద్దం**

ఇంజినీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈబాహాసే ఇండియా పోటీలు దోహదపడతాయని విష్ణు విద్యాసంస్థల వైస్‌ఛైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ అన్నారు. బీవీఆర్ఐటీలో కొనసాగుతున్న పోటీలలో భాగంగా రెండో రోజైన శుక్రవారం వివిధ రకాల పరిశీలనలో పాల్గొన్నారు. విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలు అడిగి తెలుసుకు న్నారు. డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపల్ సంజయ్‌దూబే, డీన్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## మహిళలకు సాయం అందించండి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని కొప్పూర్ గ్రామంలో మహిళ శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సఖీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడ్మిన్ హైమావతి, సఖి సెంటర్ కేస్ వర్కర్ అనూష సఖి సేవలను వివరించారు. ముఖ్యంగా మహిళలు గృహహింస, లైంగిక దాడుల నుంచి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పని చేస్తుందని తెలిపారు. 24 గంటలు 181 మహిళ హెల్ప్ లైన్ పని చేస్తుందని, అదేవిధంగా 08702452112, 738298308 లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు రక్షణ సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవానంద్, వీఓఏ అరుణ, ఎస్ హెచ్ జీ గ్రూప్ లీడర్స్ మెంబర్స్ పాల్గొన్నారు.





## అభివృద్ధి నిరోధకుడు ఏలేటి

### మాజీ మంత్రి ఇంద్రకరణ్

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభివృద్ధి నిరోధకుడిగా మారారని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నాడాయన సోన్ మండలంలో పర్యటించారు. దారి పొడవునా వృథాగా ఉన్న 'అమృత్' పైపులను చూసి అల్లోల చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ పట్టణ ప్రజల నీటి ఇబ్బందులను పరిష్కరించేందుకు అమృత్ పథకం కింద రూ.62కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టాల్సి ఉండగా ఆ పనులు కాకుండా ఏలేటి అడ్డుపడడం శోచనీయమన్నారు. ఆయన వెంట ప్రముఖ వ్యాపారవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, కృష్ణప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి, వినోద్ కుమార్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.



# నరేందర్‌రెడ్డిని గెలిపించాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

**కలంజ్యోతి, గీసుగొండ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని, హుజురాబాద్ నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీ ఇవ్వాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణ, మండల కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి సత్తాచాటాలని కోఆర్డినేటర్ కు పిలుపునిచ్చారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అది ఓటర్లలోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.

# బీఆర్ఎస్–బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు

## పీఏసీఎస్సీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి



**కలంజ్యోతి, నర్సాపూర్ :** బీఆర్ఎస్-బీజేపీకి ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కు లేదని శివంపేట పీఏసీఎస్సీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10 సంవత్సరాల కాలంలో నిరుద్యోగాలు, ఉద్యోగాలు, విద్యార్థులు, తెలంగాణ ప్రజలు చాలా కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. బీఆర్ఎస్-బీజేపీ రెండు లోబాయిక ఒప్పందం చేసుకున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయకపోవడం ఇందుకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న టువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ లేనిపోని ఆ బండలను సృష్టిస్తున్నదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# పల్లెపల్లెనా పట్టభద్రులను కలుస్తున్న ట్రస్మా నాయకులు

## పీవీ స్వగ్రామంలో వైఎస్ఆర్ ను గెలిపించాలని ప్రచారం

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** ఎమ్మెల్సీ పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును గెలిపించాలని భీమదేవరపల్లి మండల ట్రస్మా నాయకులు పల్లె పల్లెనా పట్టభద్రులను కలుస్తూ, శేఖర్ రావు గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వంగర, రత్నగిరి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల మండల కన్వీనర్ బేర యాదగిరి, చెప్యాల గోపాల్ రెడ్డి, కొండబత్తిని రాజేశం, మల్లేశం, అచ్చ అశోక్, పెగడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**కలంజ్యోతి, జగిత్యాల :** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను ఆయా జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.

కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలి..

జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జగిత్యాల ఐడిఓసి కార్యాలయం నుండి కలెక్టర్ బి. సత్య ప్రసాద్,ఎస్పి అశోక్ కుమార్,కోరుట్ల మెట్‌పెల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి ,శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

## విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సంకెట అన్వేష్ రెడ్డి

**కలంజ్యోతి, నిర్మల్ :** ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కోరారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి రిటైర్డ్ ఉద్యోగులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం జాతీయ కార్యదర్శి ఎంసీ లింగన్న ఆధ్వర్యంలో శ్రీహరిరావుకు మెమెంటో అందజేసి శాలువా కప్పి సన్మానించారు. సమావేశంలో ఎంసీ లింగన్న పెన్షనర్ల సంఘం జాతీయ కార్యదర్శి, హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, పి.విలాస్, పి.జనార్దన్, కె.రమేష్, బి.కిషన్ రావు, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమ భీంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపు దిశగా కృషి చేయాలి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో జగిత్యాల రూరల్ మండలం ముఖ్య కార్యకర్తలతో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎన్నికలలో నరేందర్ రెడ్డి గెలుపు దిశగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్య ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యావంతుడు మంచి పేరున్న వ్యక్తి అందుకే పార్టీ పోటీలో ఉంచిందన్నారు. మన అభ్యర్థి విద్యావంతుడు లక్షలాది విద్యార్థి విద్యార్థులకు బోధనను కల్పించేవారని, అభ్యర్థుల ఇద్దరిని పోల్చుకొని ఎవరు మెరుగైన వారు.. ఎవరు విద్యావంతులు.. ఎవరు రేపు మనకు మన ఉద్యోగ కల్పనలో తోడ్పడతారని ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.



# సర్కార్ బడుల్లో మెరుగైన విద్య అందించాలి

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మామడ మండలం రాసిమెట్ల ప్రభుత్వ ఐటిడిఏ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, సరుకుల గదులను పరిశీలించి ప్రతి రోజు విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుధ్యాన్ని నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ పాఠశాలకు హాజరవుతూ వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న స్టాకు, హాజరు, తదితర రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అన్ని తరగతుల విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలను నిర్వహి స్తూ వారి సామర్థ్యాలను పరీక్షించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయం త్రం వేళల ప్రత్యేక తరగతులకు నిర్వహించి, పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. పలు సబ్జెక్టు ల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మసీదు నిర్మాణానికి వినతి

- **బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు రావత్ అలీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలను కలిసిన మైనార్టీ సభ్యులు**

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రావత్ అలీ ఆధ్వర్యంలో చర్చిగాగిల్లాపూర్ 214 చెందిన మైనార్టీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చర్చ్ గాగిల్లాపూర్ సుమారు 350 మైనార్టీ కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. తమకు మసీదు నిర్మాణం కోసం పలుమార్లు అధికారులకు విన్నవించగా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి మసీదు నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు త్వరలోనే మసీదు నిర్మాణం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనికి మైనార్టీ వాసులందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.కె గౌస్, చాంద్ పాషా, నజీర్ అలీ, షబీర్ అలీ, అబ్దుల్ రజాక్, ముస్తఫా, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం

## పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో శుక్రవారం శ్రీశ్రీశ్రీ దసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి ఆలయ 3వ వార్షికోత్సవ, జాతర మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాసాంజనేయ స్వామి వారి జాతర, కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మన్ మిద్దేల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ఆకుల బాబు, వార్డు ప్రెసిడెంట్లు కామేష్, సోమరాజు, నాయకులు బాబీ, శివ కుమార్, వంశి, యోగి, భూషణ్, సూర్య, అశోక్, గోపాల్, సుబ్బమ్మ, హేమలత, శ్రీను, సంతోష్, లక్ష్మా రెడ్డి, స్థానిక నాయకులు, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థల పరిశీలన

## జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గ్రౌడింగ్ స్థలాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం గొల్లపెల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రకీయను పూర్తి చేసుకువాలని లబ్ధిదారులకు సూచించారు. గృహ నిర్మాణ మేస్త్రీలు కార్మికులు సకాలంలో ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సహకారం అందించాలని తెలిపారు. గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ, రఘు వరుణ్, డీఈ హౌసింగ్ ప్రసాద్, తహసీల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాలి

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోనీ ప్రభుత్వ స్థలాలను కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం గొల్లపెల్లి మండల కేంద్రంలోని రామాలయం గుట్టని సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. గుట్ట ప్రాంతాల్లోని సర్వేనెంబర్ 735,544 లో 125.23 ఎకరాలలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గుట్ట వెనకాల గృహాలు నిర్మించుకొని ఉన్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో ఇండ్ల నిర్మాణం చేసుకున్న గృహాలను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గొల్లపల్లి మండల అబ్బాపూర్ గ్రామంలో నర్సరీ ఆయిల్ ఫామ్ తోటను అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సరీ ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలను కలెక్టర్ అధికారులు తెలిపారు. రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో, డిఆర్డిఓ రఘు వరుణ్, ఎమ్మార్వో హార్టికల్చర్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.